# <u>పత్రికా ప్రకటన</u>

తేది.02-02-2017

## <u>పగటి సమయాల్లో ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడిన జువైనల్</u>

***సుమారు 252 గ్రాముల బంగారు ఆభరణాలు, 1340 గ్రాముల వెండి***
***మరియు రూ.15900/-ల నగదు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.02.02.2017న సిసిఎస్ పోలీసులు వివిధ ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేసి తనిఖీలను నిర్వహించే క్రమంలో విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలో గడియారం స్థంభం వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న జువైనల్‌ను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

ఈ విచారణలో అదుపులోకి తీసుకున్న జువైనల్ 2015 సం॥ నుండి విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో పగటి సమయాల్లో ఇళ్ళలో చోరీలకు పాల్పడినట్లు వెల్లడవగా ఇతని వద్ద నుండి సుమారు 252 గ్రాముల బంగారు ఆభరణాలు, 1340 గ్రాముల వెండి మరియు రూ. 15,900/-ల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విజయవాడ గుణదల అయ్యప్ప నగర్‌కు చెందిన 17 సం॥ మైనర్ చెడు అలవాట్లకు లోనై సులబంగా డబ్బు సంపాదించి జల్సాలు చేయడం కోసం ఇళ్ళలో దొంగతనాలు చేయడం మార్గంగా ఎంచుకున్నాడు. చిన్న చిన్న పనులు చేసుకునే వారి ఇళ్ళను ఎంచుకుని వారు తాళం వేసి పనికి వెళ్ళిన సమయంలో ఆ ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం చేయాలనుకున్నాడు. అనుకున్నదే తడవుగా జులై 2015వ సంవత్సరంలో పెనమలూరు పరిధిలోని శ్రీనివాసనగర్‌కు చెందిన కోడాలి మార్తమ్మ ఇంటికి తాళం వేసి పనికి వెళ్ళడాన్ని గమనించి ఆ ఇంటి తాళం పగలుగొట్టి ఇంటిలో ఉన్న 25 వేల రూపాయల నగదును దొంగిలించి పారిపోయాడు.

తరువాత 2016వ సంవత్సరంలో పైన తెలిపిన విధంగా మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని లయోలాగార్డెన్‌కు చెందిన పుసునూరి శాంతిశ్రీ ఇంటిలో, కోపరేటివ్ బ్యాంక్ కాలకి చెందిన వేలమూరి పార్థసారధి ఇంటిలో మరియు వెటర్నరీ కాలనికి చెందిన మూర్తి,శ్రీలక్ష్మి ఇంటిలో దొంగతనం చేశాడు. నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో వాంబేకాలనీకి చెందిన మద్దెల సత్యవతి ఇంటిలో, అదే ప్రాంతానికి చెందిన చెన్నా విజయలక్ష్మి ఇంటిలో, రాజీవ్‌నగర్‌కు చెందిన చామర్తి రవిబాబు ఇంటిలో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చిట్టినగర్ కొండపైన లీల ఇంటిలో, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో శ్రీనగర్‌కాలనీకి చెందిన బప్పాతి ఎల్లమ్మ ఇంటిలో, కరెన్సీనగర్‌కు చెందిన చింతకాయల శ్రీలక్ష్మి ఇంటిలో దొంగతనం చేశాడు. మరియు భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని లేబర్ కాలనీకి చెందిన ఊటుకూరి ప్రసాదరావు ఇంటి తాళం పగలుగొట్టి దొంగతనం చేశాడు.

గత రెండు సంవత్సరాల కాలం నుండి పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 1, నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో 3, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో 3 పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో 2 మరియు భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో 1 మొత్తం 11 ఇళ్ళ దొంగతనాలు పగటి సమయంలో చేయడం జరిగింది.

చోరీల నియంత్రణపై దృష్టి సారించిన సిసిఎస్ పోలీసులు ఈ రోజు అనగా ది.02.02.2017న జువైనల్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి సుమారు 252 గ్రాముల బంగారు ఆభరణాలు, 1340 గ్రాముల వెండి మరియు రూ. 15,900/-ల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --